



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

ఆదివారం | 29 జూన్ 2025

పేజీలు 8


# అవినీతితో పుట్టిన పార్టీలో చేరి

# అవినీతి ఇప్పుడు గుర్తొచ్చిందా సుగవాసి..



- 164 మంది ఎమ్మెల్యేల పై ఆరోపణలు చేసావ్,,,
- ఎవరు అవినీతిపరులో ప్రజలకు ముందే తెలుసు,,
- అందుకే రాష్ట్రమంతా టిడిపికి గెలుపు వరించిన నిన్ను ఓడించారు,,
- ఊసరవెల్లి రాజకీయాలు ఎలా ఉంటాయో నిన్ను చూస్తే తెలుస్తుంది,,,
- నువ్వు నిజాయితీపరుడు అయితే నీతో పాటు పార్టీ ఎంతమంది మారారు,,,

**రాజంపేట, మేజర్ న్యూస్:** అవినీతితో పుట్టిన పార్టీలో చేరడంతో కూటమి నాయకుల అవినీతి గుర్తొచ్చిందా సుగవాసి బాలసుబ్రమణ్యం అని రాజంపేట తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం రాయచోటిలో జరిగిన కార్యక్రమంలో కూటమి నాయకులపై వైసీపీ నాయకుడు సుగవాసి బాలసుబ్రమణ్యం చేసిన వ్యాఖ్యలకు రాజంపేట తెలుగు తమ్ముళ్లు ప్రెస్ మీట్ పెట్టి మరి కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టికెట్ ఇచ్చిన వెంటనే వైసీపీ నాయకులతో ములాఖాత్ అయిన నీకంటే స్వార్ధపరుడు ఉన్నాడా అని ప్రశ్నించారు. టిడిపి కోసం కష్టపడుతూ టికెట్ కోసం ప్రయత్నిస్తున్న వారిని కూడా కాకుండా కేవలం సుగవాసి పాలకొండ రాయుడు కుమారుడు అని నీకు రాజంపేటలో అవకాశం ఇస్తే తెలుగుదేశం కార్యకర్తలను నాయకులను కలుపుకొని పోకుండా వైసిపి నాయకులతో కుమ్మక్కై, నీ స్వార్ధం కోసం గెలవాల్సిన సీటును వైసీపీ చేతిలో పెట్టి నేడు అసలు స్వరూపాన్ని బయట పెట్టావని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమిలోని 164 మంది ఎమ్మెల్యేలు అవినీతిపరులని ఆరోపణలు చేయడం తప్ప నీకు పార్టీ కోసం పనిచేసిన చరిత్ర లేదని, మరి జడ్పీ వైస్ చైర్మన్ గా ఏ పార్టీ వలన ఎంపికయ్యావని, ఏ పార్టీ వలన ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశావని, ఏ పార్టీ వలన నేడు ఇతర పార్టీలకు పోయే అవకాశం పొందావని, కార్యకర్తలను నట్టేట ముంచి నీ స్వార్ధం కోసం ఇతర పార్టీలోకి వెళ్తూ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే సమాధానాలు కూడా అలాగే ఉంటాయని వారు తెలియజేశారు. ఇతరుల గురించి మాట్లాడేటప్పుడు నీకు వందలకోట్లఆస్తి నీకు ఎక్కడిదనీ, ఎలా కష్టపడి సంపాదించావనీ,ఆరోపణలు చేయడం తప్ప మీకు ప్రజలకు సహాయం చేయడం తెలియనీ ఏకైక నాయకుడివి నువ్వేనని వారు ఎద్దేవా చేశారు.నీలగా స్వార్ధం కోసం టీడీపీ పార్టీ ఆలోచించదని, అందుకే నీ తండ్రి మీద గౌరవంతో రాయచోటి నియోజకవర్గంలో ఉన్న నిన్ను రాజంపేట నియోజకవర్గంలో పోటీ చేయించిందని, అయినా నువ్వు వైసిపి నాయకులతో కుమ్మక్కై నీ వక్రబుద్ధిని నిరూపించుకున్నావని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### పార్టీ మారగానే వైసీపీ 11 మంది ఎమ్మెల్యేలు నీకు హరిచంద్రులా....

పార్టీ మారగానే వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలు మీకు హరిశ్చంద్రులా కనిపిస్తున్నారా అని తెలుగు తమ్ముళ్లు ప్రశ్నించారు. వైసీపీ నాయకుల దోపిడి ప్రజలందరికీ తెలుసనీ, వారితో జతకట్టి నువ్వు ఎలాంటి నాయకుడివో ఇప్పుడు అందరికీ అర్థమయ్యేలా చేసావని, ఎమ్మెల్యేల అవినీతిపై ప్రమాణాలు చేయడం కంటే నీ తండ్రి గారి మీద ప్రమాదం చేసి నీవు మిగతా 2లో

## ప్రజా దర్బార్‌లో పల్లాతో కలిసి పాల్గొన్న చమర్తి

**-టిడిపి కేంద్ర కార్యాలయంలో వినతుల స్వీకరణ**

**రాజంపేట,మేజర్ న్యూస్:** అమరావతి టీడీపీ కేంద్ర కార్యాలయం లో రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు తో కలిసి ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ను ఏర్పాటు చేసి రాష్ట్ర అధ్యక్షుడు తో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన నాయకులను అందులో స్థానం కల్పించి ప్రజా సమస్యల పరిష్కారం ప్రతి ఒక్కరి బాధ్యత అనేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలియజేశారు.



## బనకచర్ల ప్రాజెక్టు ప్రజలను మభ్యపెట్టే ప్రాజెక్ట్

**-రాజధాని నిర్మాణంలో లక్షల కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం**

**-రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలి**

**-వైఎస్ఆర్ సిపి హయాం లోని పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**

**-రాయలసీమ అభివృద్ధిపై డిమాండ్ చేసిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** బనకచర్ల ప్రాజెక్టు గేమ్ ఛేంజర్ కాదని చంద్రబాబు ప్రజలను మభ్యపెట్టే ప్రాజెక్ట్ అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం రాయచోటిలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో శ్రీకాంత్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజకీయాలలో వున్నా, ప్రజా సేవ చేయాలనుకున్న వారికి హుందాతనం, ఇతరులను గౌరవించడం ఉండాలన్నారు. ప్రజాస్వామ్య పరంగా ప్రజలకు పూర్తిస్థాయిలో అనేక అంశాలు చేరలేక పోతున్నయేమోనని బాధ కలుగుతుందన్నారు. అందుకనే ఫోర్త్ ఫిల్లర్ అయిన మీడియా మంచి అడుగులు వేయాలన్నారు. మీడియా కూడా వాస్తవాలకు గమనించి వాస్తవం, మిగతా 2లో



## సిద్ధవటం వీఆర్వోకు అదనపు బాధ్యతలు



**సిద్ధవటం మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన సిద్ధవటం వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న కేశవులు పెద్దపల్లి వీఆర్వో ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా వీఆర్వో కేశవులు భాకరాపేట గ్రామ సచివాలయంలో శనివారం ఆ మాట్లాడుతూ పెద్దపల్లి గ్రామ సచివాలయ విఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న శివ శంకర్ అనారోగ్యాల కారణం వల్ల సెలవు పెట్టడం తోమాపై అధికారులు ఆదేశాలతో పెద్దపల్లి రెవిన్యూ వీఆర్వోగా అదనపు బాధ్యతలు చేపట్టా అని,విద్యార్థుల సర్టిఫికెట్లు, మరియు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల సమస్యలపై నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు

## ఒంటిమిట్ట కోదండ రామయ్యను దర్శించుకున్న మాజీ ఎం.పి



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** హిందూపురం మాజీ ఎం.పి నిమ్మల కిష్టప్ప శనివారం కుటుంబ సపరివారంగా ఒంటిమిట్ట కోదండరామస్వామివారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆయనకు కొండమాచుపల్లి మాజీ సర్పంచ్ మామిళ్ళ శ్రీహరి, మునగపాటి సుబ్బరాయుడు, మహేంద్ర శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించారు . దర్శనానంతరం ప్రధాన అర్చకులు వీణా రాఘవాచార్యులు ఆలయ విసిష్టత గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట కోదండ రామున్ని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, భవిష్యత్తులో దేశంలోనే అత్యంత గొప్ప ఆధ్యాత్మిక ప్రాంతం గా ఒంటిమిట్ట నిలుస్తుందని ఆయన తెలిపారు.



# అవినీతితో పుట్టిన పార్టీలో చేరి అవినీతి గుర్తొచ్చిందా సుగవాసి,,,



**(మొదటి పేజీ తరువాయి)**టికెట్ వచ్చిన వెంటనే వైసీపీ నాయకులతో ములకత్ కాలేదని నిరూపించాలని వారు డిమాండ్ చేశారు.మైక్ దొరికితే పనికి మాలిన ఆరోపణలు చెయ్యడం నీకు అలవాటే అని,నీ బుద్ధి తెలిసే పార్టీ పక్కన పెట్టిందనీ,వైసీపీ తో ఎన్నికల ముందే కుమ్మక్కు అయ్యి ఇప్పుడు అసలు రూపం బయట పెట్టావనీ, అందుకే నీవు పార్టీ మారుతున్న అసలైన ఏ తెలుగుదేశం నాయకుడు నీ వెంట రాలేదంటే ఎవరు అవినీతి నాయకులో అర్థమవుతుందని,అమ్ముడుపోయి ఎలక్షన్లో చేతులెత్తేసి రాజంపేట లో టిడిపి నాయకులను మోసం చేసిన చరిత్ర బాలసుబ్రమణ్యం చెందుతుందని, ఎందుకంటే నువ్వు పార్టీ మారుతున్నట్లు నీతో నడిచిన ఏ నాయకుడికైనా తెలియజేశావా అని వారు ప్రశ్నించారు. నిన్ను నమ్మినందుకు రాజంపేట తెలుగు తమ్ముళ్లు ఇప్పటికే మోసపోయారనీ,నువ్వు చేరిన పార్టీలో, తాము అవినీతి చేయలేదని నీతో పాటు సభను పంచుకున్న నాయకులు ప్రమాణం చేస్తే తాము కూడా చేసేందుకు సిద్ధం అని,మొన్నటి ఎన్నికలలో జగన్ అవినీతి పరుడు,ఆకేపాటి, పెద్ది రెడ్డి అవినీతి పరులని చెప్పావ్,మరి ఇప్పుడు నువ్వు అక్కడ చేరగానే ఉత్తములు అయ్యారా అని, పాలకొండ రాయుడు పేరు చెడగొట్టడానికే నీవు స్వార్థ రాజకీయాలు చేస్తున్నావనీ, నీకు మద్దతు ఇచ్చినందుకు తెలుగు తమ్ముళ్లు సిగ్గుపడుతున్నారనీ,నువ్వు ఊసరవెల్లి అని తెలిసిన నీకు అవకాశం ఇచ్చిన వారిని కూడా విమర్శిస్తున్నావనీ,గెలిచిన వారిపై ఓడిపోయిన నీలాంటి వారు విమర్శలు చేయడం హాస్యాస్పదం అన్నారు. చెట్టు పేరు చెప్పి జీవితాంతం నువ్వు కాయలు అమ్ముకోవాల్సిందే అని, దొంగల ముఠాలో చేరి ఎదుట వారిని దొంగలు అంటే తగిన గుణపాఠం చెబుతాం అని హెచ్చరించారు.అవినీతిపరులు ఎవరో ప్రజలు పోయిన ఎన్నికల్లోనే గుర్తించారు, అందుకే నీలాంటి వారిని ఓడించారు, ఇప్పుడు నీ అసలు రూపం బయటపడిందని, అన్నం పెట్టిన పార్టీనే విమర్శిస్తున్నావంటే నువ్వు వైసిపి కోవర్ట్ అని స్పష్టంగా అర్థం అవుతుందనీ,బంగాళాఖాతంలో కలిసిపోయే పార్టీ లో చేరి నువ్వు కూడా అతి త్వరలో కనుమరుగు కావడం ఖాయమని, 164 మంది ఎమ్మెల్యేలపై ఆరోపణలు చేసే ముందు 164 మంది ఎందుకు గెలిచారు నేను ఎందుకు ఓడి పోయానో తెలుసుకోవలనీ, ఇలాంటి వారికి ఓటు వేసినందుకు, సీటు ఇచ్చినందుకు టిడిపి నాయకులు కార్యకర్తలు సిగ్గుపడుతున్నారనీ, అయినా ఊసరవెల్లి మనస్తత్వానికి, స్వార్థ రాజకీయాలకు బాలసుబ్రహ్మణ్యం పెట్టింది పేరు అని, సొంత కుటుంబ సభ్యుల నే పట్టించుకొని నువ్వు  నీ వెంట నడిచిన నాయకులను కార్యకర్తలను ఏం పట్టించుకుంటావని, బాలసుబ్రమణ్యం పార్టీకి రాజీనామా చేసి వైసీపీలో చేరడం తమ పార్టీ కి పట్టిన దరిద్రం వదిలిపోయిందని తెలుగు తమ్ముళ్లు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో గన్నే సుబ్బ రసయ్య నాయుడు, దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, కొల్లి రెడ్డయ్య నాయుడు, పసుపులేటి ప్రవీణ్, ఎమ్మెల్ నారాయణ, బాపనయ్య నాయుడు, శివ నారాయణ చౌదరి, ఉద్దండం సుధాకర్, ఆకుల సుబ్బరాయుడు, సిద్ధిక్, ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, సురేంద్ర, మేకా నరసింహ, సాంబశివ నాయుడు, పాండురాజు, కళాధర్, రామ్మోహన్, పరుశురాం, కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, టెక్సమో మల్లి, దగ్గుపాటి వెంకటేశ్వర్ నాయుడు, పూల బాలాజీ, దగ్గుపాటి రవి పాల్గొన్నారు.

## బనకచర్ల ప్రాజెక్టు ప్రజలను మభ్యపెట్టే ప్రాజెక్ట్

**(మొదటి పేజీ తరువాయి)** నిజాయితీ ఏది వుందో దాన్ని ప్రజలకు దగ్గరగా చేర్చే బాధ్యత ఉందన్నారు.ఈ ఏడాది నుంచి అధికార పార్టీ పాలన చూసినప్పుడు ఆశ్చర్యం కలుగుతోందన్నారు. గేమ్ ఛేంజర్ రాష్ట్రానికి బనక చర్ల అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదేపదే మాట్లాడుచున్నారన్నారు. ఇప్పుడు అందరూ ఫ్యాషన్ గా గేమ్ ఛేంజర్ అని మాట్లాడుతున్నారన్నారు. గేమ్ ఛేంజర్ అంటే ఏంది? దీనివల్ల ప్రజలకు ఏం మేలు జరుగుతుందని చెప్పే ఆలోచన నాయకులకు లేదన్నారు. రాజధానిని నిర్మిస్తున్నానని చంద్రబాబు చెప్పుచుండడం ఎవరూ కాదనలేని అంశమని,అందరూ సహకరించా ల్సిందేనన్నారు. లక్ష కోట్ల రూపాయలుతో భవన నిర్మాణాలకు వెచ్చిస్తున్నామని చెప్పడం చూస్తే బాధకలుగుతోంద న్నారు. ఈ లక్ష కోట్లుకు వడ్డి ప్రతి నెలా రూ 10వేల కోట్లు వడ్డీ కట్టాల్సి వస్తుందని, రాష్ట్ర ప్రజలందరిపై భారం పడుతుందన్నారు. మరి ఒక్కొక భవనానికి అంతంత ఖరీదుతో కట్టడం అవసరమా అని ప్రశ్నించారు. విచిత్రంగా రాజధానిలో భవన నిర్మాణాల కోసం అడుగుకు రూ12 వేల నుంచి రూ 15 వేలు మధ్య రేటుతో టెండర్లు పిలివడం చూస్తే ఎంత ప్రజాధనం వృధా అవుతోంద న్నారు.తాము రాజధానికి వ్యతిరేకం కాదని, ప్రజల సెంటిమెంట్ ను ఉపయోగించు కుని ఈ రకమైనటువంటి దోపిడీ చేయడం కరెక్టా? అని ఆలోచన చేయమని కోరారు. బనక చర్ల క్రాస్ కు రూ 85 వేల కోట్లతో టెండర్లు పిలిస్తానని చంద్రబాబు చెప్పుచున్నారన్నారు. బనక చర్ల క్రాస్ కు పోలవరం నుంచి లక్ష కోట్లు ఖర్చు పెట్టి నీల్లు వదిలితే ఇక్కడ కొత్తగా ఆయకట్టు పెరుగుతుందా అని అడిగితే సమాధానం లేదన్నారు. ఆయకట్టు స్థిరీకరిస్తున్నారా అని అడిగితే సమాధానం లేదన్నారు. ఒక్కసారి ఆలోచన చేయండని, శ్రీశైలం ప్రాజెక్టు మనందరికీ ఒక దేవాలయం అని, ఆ ప్రాజెక్టు వల్ల రాయలసీమ కొద్దో గొప్పో బతుకుతోందన్నారు. 6 వేల క్యూసెక్కుల అక్కడి నుంచి వస్తే మొత్తం చెన్నై వరకు నీళ్ల పోయేసి,రాయలసీమకు పంట పొలాలుకు పోవాల్సిన పరిస్థితి వుండేదన్నారు. మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి దాన్ని 56 వేల క్యూసెక్కులు కు స్థాయి పెంచడంతో కొద్దో గొప్పో మనం నీళ్లను చూడడం మొదలు పెట్టామన్నారు.పోతిరెడ్డి పాడు56 వేల క్యూసెక్కులకు 240 అడుగుల చేరేంతవరకు పోతిరెడ్డిపాడుకు నీళ్ళు వదలలేదు. ఆలా వదిలినప్పుడు పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ కు నీళ్లు వచ్చే పరిస్థితి అని అన్నారు. రాయచోటి ప్రాంతం లోని సాగునీటి ప్రాజెక్ట్ లకోసం ఎంతో కష్టపడి 45 శాతం పనులను పూర్తి చేయించా అన్నారు. జి ఎన్ ఎస్ ఎస్ ను పెద్దగా ఎక్జిక్యూట్ చేసి, గోరుకల్లు రిజర్వాయర్ ను 7 టి ఎం సి లతో కట్టి, అవుకు రిజర్వాయర్ ను 4 టి ఎం సి లకు కట్టి ,అవుకు నుంచి గండికోట కు 25 టిఎంసిలు కు పెంచి, అవుకులో టన్నెల్ ఏర్పాటు చేసి దాన్ని కూడా గండికోట లో మొట్టమొదటిగా 25 టి ఎం సి లను స్టోరేజ్ చేసి, గండికోట నుంచి మైలవరం పోయి, మైలవరం నుంచి పెన్నానదిలో నీళ్లు కలుస్తాయన్నారు .గండికోట దాటిన తరువాత వావికొండ రిజర్వాయర్, సర్వాయ సాగర్ రిజర్వాయర్ లు వస్తాయన్నారు. దాన్ని కూడా స్థిరీకరించాలని, హెచ్ ఎన్ ఎస్ ఎస్ పోతే ఆ పక్క మల్లెల నుంచి లిఫ్ట్ చేస్తే కర్నూలు ,అనంతపురం లలో మిట్ట ప్రాంతాలను చేరుకుని దాటుకుని మన ప్రాంతంలోకి రావట్లేదన్న ఉద్దేశ్యంతో గండికోటలో 20 టి ఎం సి లు ఉంటాయి కదా, దానిని 4 లేక 3 టి ఎం సి ల నీటిని వెలిగల్లు ప్రాజెక్టుకు తెచ్చుకుంటే ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో , ఒక గొప్ప ప్రాజెక్ట్ రూపకల్పన సొంతంగా ఆలోచన చేసుకొని, ఇంజనీర్లతో చర్చించి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి , ఎంపీ మిథున్ రెడ్డి ల సహకారంతో అప్పటి సీఎం జగన్ దగ్గరికి తీసుకెళ్లానని దానికి టెండర్లు పిలిపించి ఆ పనులను 45 శాతం బాధ్యతగా పూర్తి చేశామన్నారు. ఆ ప్రాజెక్టు ద్వారా వచ్చే ఆయకట్టు స్థిరీకరణ పడుతుంది..ఆ ప్రాజెక్ట్ ను చేయండి అని అడుగుతుంటే ఇంతవరకు మాట్లాడడం లేదన్నారు. ఆ ప్రాజెక్ట్ కు గండికోట నుంచి నీళ్లు వదిలితే గండికోట నుంచి కెనాల్ ద్వారాఒక టన్నెల్ నుంచి వచ్చి చక్రాయపేట- కాలేటి వాగు చెరువు ఉన్నదో ,దానిని 1 టి ఎం సి స్థాయిని పెంచి, కాలేటి వాగు నుంచి లెక్కిరెడ్డిపల్లె, రామాపురం మండలాల లోని చెరువులను నింపుకుని, దాన్నుంచి వెలిగల్లు కు పంప్ చేసుకుంటే, వెలిగల్లు లో పాపాగ్ని ఎప్పుడూ ఫ్లో రాదు కదా అని ఈ నీళ్ల అష్యూరెన్స్ చేసుకోవచ్చుకదా అని ఆశించామన్నారు. వెలిగల్లు ప్రాజెక్ట్ నుంచి కంచాలమ్మ గండి, గొర్లముదివేడు గ్రామాల చెరువుల కు నింపుకుందామని, మిట్ట ప్రాంతాలైన గోరాన్ చెరువు, అరవీడు, నూలివీడు తదితర గ్రామాలకు నీళ్లు ఇవ్వాలని, జి ఎన్ ఎస్ ఎస్ కాలువల ద్వారా వెలుగల్లు నుంచి మూడు లిఫ్ట్ లు పెట్టి చిన్నమండెంలోని బెస్తపల్లె, తదితర 33 చెరువులకు నీళ్లు వెళ్లేలా ప్రణాళికలు రూపొందించి పనులను ప్రారంభింప చేశానన్నారు. అధికారులపై ఒత్తిడి చేశానని, ఇప్పుడైనా ఆ పనులను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజధానిలో జరుగుతున్న అవినీతిని బయటకు రానీయకుండా డైవర్ట్ చేయడానికి బనక చర్ల క్రాస్ అని చంద్రబాబు మాట్లాడుచున్నారన్నారు. తమ హయాంలో చేపట్టి పెండింగ్ లో ఉన్న ప్రాజెక్ట్ లు ను ఈ ప్రభుత్వం పూర్తి చేస్తే జరిగే మేలును ఈ ప్రాంత ఉద్యోగులు యువత, విద్యార్థులు, మేధావులు, ప్రజలు ఆలోచించాలన్నారు. రాజధానిలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నించాలన్నారు.

**జగన్‌ను భూస్థాపితం చేయడం ఎవరివల్ల కాదు..**

జగన్ భూతమని, జగన్ ను భూస్థాపితం చేస్తానని చంద్రబాబు మాట్లాడుచున్నారని, అది ప్రజా స్వామ్యంలో జరగదన్నారు. చరిత్ర తెలుసుకుని మాట్లాడితే మంచిదన్నారు.ప్రజలు ఎవరికి పట్టం కడితే వారు పదవులలో ఉన్నారన్నారు.ఎవ్వరికీ అధికారం శాశ్వితంకాదన్న విషయాన్ని గ్రహించాల న్నారు. ఎవరు ఎవరిని అంతం చేయలేరన్నారు.ఎమర్జెన్సీ సమయంలో చంద్రబాబు కాంగ్రెస్ సభ్యుడిగా ఉన్నారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

**జిల్లా కేంద్రం ఏర్పాటుకు కృషి చేశా**

మొదటగా తాను ఎంఎల్ఏ అయినప్పుడు గల్లా అరుణ కుమారి ద్వారా రూ 60 కోట్లతో రాయచోటి లో రింగ్ రోడ్డు ను నిర్మింపచేశామన్నారు. దాంతో రూ 15 వేల కోట్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం జరిగిందని, అదీ సంపద సృష్టి అని అన్నారు. తహసీల్దార్ స్థాయి ఉన్న రాయచోటిని జిల్లా కేంద్రం చేశామని,పట్టణ పేదలకు ఒకే చోట 6 వేల పక్కా గృహాలను నిర్మింపచేశామని ఆయన గుర్తు చేశారు. రాజధాని అవసరమే కానీ, అన్ని ప్రాంతాలను సమంగా అభివృద్ధి చేయాలన్నారు. లక్షలకోట్లు అప్పులు తెస్తున్నారని, వాటిని సక్రమంగా వినియోగించు కోవాలని సూచించారు.ప్రజలపై వడ్డీ భారం పడుతుందన్నారు. జగన్ హయంలో ప్రతి గ్రామంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్ లు నిర్మించడం జరిగిందన్నారు. రాయచోటి నియోజక వర్గంలోనే రెండు వేల మంది వాలంటీర్లుకు ఐదేళ్ల పాటు రూ 5 వేలు చొప్పున గౌరవ వేతనం అందించడం జరిగిందన్నారు.రేషన్ వాహనాల డ్రైవర్ లను ,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించారన్నారు. రూ 3000 నిరుద్యోగ భృతి ఎందుకు నిరుద్యోగ యువతకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్,పట్టణ అధ్యక్షుడు నవాజ్, ఎస్ పి ఎస్ రిజ్వాన్, కౌన్సిలర్లు గౌస్ ఖాన్, ఆల్తాఫ్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, మేధావుల ఫోరమ్ నియోజక వర్గ అధ్యక్షుడు జానం రవీంద్ర యాదవ్, ఖలీల్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు చుక్కా అంజనప్ప,సగినాల శివ శంకర తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం బాధ్యతలు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** సుబ్రహ్మణ్యం మణి సహాయ వ్యవసాయ సంచాలకులు ( రెగ్యులర్), రైల్వే కోడూరు డివిజన్, అన్నమయ్య జిల్లాగా పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగింది.. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ లోని నాలుగు మండలాల్లో మండల వ్యవసాయ అధికారుల సహకారంతో వ్యవసాయశాఖకి సంభందించిన అన్నిపథకాలు రైతులకి చేరవేసి రైతుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలపడం జరిగింది... ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారులు శ్రీరాములు, సందీప్, శ్రీకర్, మల్లిక, శ్రీకర్ పాల్గొనడం జరిగింది.

## నేడు ఏజే వైద్యశాలలో ఉచిత వైద్యపరీక్షలు



**పీలేరు మేజర్ న్యూస్:** పంచాయతీ కార్యాలయం ఎదుట మల్లెల వీధిలో నేడు ఏజే వైద్యశాలలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను కూడా సరఫరా చేస్తామని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ కే అలీమ్, డాక్టర్ డి జెన్నీఫర్ శనివారం తెలిపారు. మా వైద్యశాలలో కీళ్లు, ఎముకలు, నడుము నొప్పి, పిండి కట్టు, పాము కాటు, తేలుకాటు, కీళ్ల మార్పిడి, బిపి, షుగర్, గుండె నొప్పి, అస్తమా, రక్తహీనత, విష జ్వరాలకు వైద్యం చేస్తామని వారు తెలిపారు. ఇది ఇలా ఉండగా ఈ వైద్యశాల ప్రారంభించి 8 నెలలు కావస్తున్నది. అనధికాలంలోని మంచి గుర్తింపు తెచ్చుకున్నది. రోగుల నుంచి అధిక ఫీజులు తీసుకోవడం లేదు, వీరిద్దరి హస్తవాసి బాగున్నది. అత్య ఆధునిక పరికరాలు ఉన్నాయి. స్థానికులే కాకుండా దూర ప్రాంతాల వారు కూడా ఈ వైద్యశాలకు వచ్చి వైద్యం చేయించుకుని పోతున్నారు.

## నేడు కృత్రిమ కాలు కొరకు కొలతలను అందించండి

### -అధ్యక్షులు డా .సుబ్బనరసారెడ్డి మల్లు



**పుల్లంపేట,మేజర్ న్యూస్:** జూన్ 29న తేదీన అన్నమయ్య జిల్లాలోని రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం నందు చేతన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో తీసుకునే కృత్రిమ కాళ్ల కొలతలు కార్యక్రమానికి అన్నమయ్య జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో కృత్రిమ కాళ్లు అవసరమైన విభిన్న ప్రతిభావంతులు వచ్చి తమకు అవసరమైన కృత్రిమ కాలు కొలతలను అందించి త్వరలో కృత్రిమ కాళ్లు పొందగలరని విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం అధ్యక్షుడు డాక్టర్ మల్లు సుబ్బనరసారెడ్డి తెలిపారు. ఈ కృత్రిమ కాలు కొలతలు తీసుకున్న 15 రోజుల తర్వాత ఆధునిక వెయిట్ లెస్ కృత్రిమ కాళ్లు అమర్చబడునని కావున కృత్రిమ కాళ్లు కావలసిన విభిన్న ప్రతిభావంతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## త్వరలో పీలేరుకు అన్న క్యాంటీన్

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు కార్మికులు, పేదలకు 5 రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తూ అన్నార్తుల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్ ఎంతో ఉపయోగపడుతుందని, పీలేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, పీలేరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో మండల సర్వేర్ ప్రబంధ, వినోద్ కుమార్‌లు మార్కెట్ యార్డ్ ఆవరణలో చైర్మన్ పురం రామ్మూర్తి తో కలిసి స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి మాట్లాడుతూ బుక్కెడు బువ్వ కోసం ఎవరు అలమటించకూడదని తక్కువ ధరకే అన్నా క్యాంటీన్ భోజనం అందరికి అందుబాటులో తేవాలన్న సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. 2014 - 2019 మధ్యకాలంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో అన్న క్యాంటీన్లు నిర్వహించారని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి వాటిని మూసివేసిందని ఇక మళ్లీ కూటమి పార్టీ అధికారంలో వచ్చాక ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ తిరిగి అన్న క్యాంటీన్లు పునః ప్రారంభించి పేదలు, కార్మికులు, అందరికి నాణ్యత కలిగిన ఆహారం అందుబాటులోకి తీసుకు రానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ రైతు మార్కెట్ యార్డు కార్యదర్శి హరినాథ్, ఖాదర్, మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 6న గుర్రంకొండలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం

**- ముఖ్య అతిథిగా విచ్చేయనున్న కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు దాదాగాంధీ**

**- రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె బాషా వెల్లడి**



**గుర్రంకొండ,మేజర్ న్యూస్ :** పీలేరు నియోజకవర్గం,గుర్రంకొండలో జులై 6న కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంబించనున్నట్లు స్థానిక పార్టీ నాయకుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె బాషా ప్రకటించారు.శనివారం గుర్రంకొండలోని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం జిల్లా ఉపాధ్యక్షులు ఇదయతుల్లా హుస్సేని కార్యాలయం నందు పార్టీ మండల అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కె.బాషా మాట్లాడుతూ జులై నెల 6వ తేదిన జరిగే పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు దాదాగాంధీ,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్,పీలేరు నియోజకవర్గం అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డిలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.కావున ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు,పార్టీ శ్రేణులు,కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీని పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని పిలుపునిచ్చారు.అంతే కాకుండా పార్టీ భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించడంతోపాటు ప్రజలకు చేరువయ్యే విధంగా చేపట్టే కార్యక్రమాలపైన రాష్ట్ర నాయకత్వం దిశానిర్దేశం చేయడం జరుగుతుందని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందాయని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అట్టడుగు వర్గాల సంక్షేమం పేదరిక నిర్మూలన సాధ్యమన్నారు ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,పార్టీ విజయాలను లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి సమాయత్తం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు ఖాజా,మాజీ మండల అధ్యక్షులు సమీరుద్దీన్,సయ్యద్ గౌస్ బాషాతోపాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదల ఊటీని ప్రజలకు దూరం చేస్తారా..?

**- హార్శిలీహిల్స్ భూములని పతాంజలి కంపెనీకి అప్పగిస్తే ఊరుకోం**

**- సిపిఐ,కాంగ్రెస్ నాయకులు పి.ఎల్ నరసింహులు,రెడ్డి సాహెబ్ హెచ్చరిక**




**బి.కొత్తకోట, మేజర్ న్యూస్:** పేదల ఊటీగా ప్రసిద్ధిగాంచిన హార్శిలీహిల్స్ ని సిపిఐ,కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ లు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంత ప్రజలకు హార్శిలీహిల్స్ ఆంధ్ర ఊటీ అని,ప్రకృతి సౌందర్యాన్ని వీక్షించడానికి,ప్రకృతి ఒడిలో సేదతీరడానికి పర్యాటకులు తరచూ ఈ ప్రాంతానికి వస్తుంటారని,ఈ కొండపైన సహజ వనరులు,అటవీ సంపద అపారంగా ఉందని గుర్తు చేశారు.శ్రీ గంధానికి పుట్టినిల్లని,ఇంతటి సౌందర్యమైన ప్రాంతాన్ని 18వ శతాబ్దంలోనే బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేసిందని,చరిత్ర కలిగిన హార్సిలీహిల్స్ ని పతాంజలి అనే కార్పొరేట్ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించడం సరైన పద్ధతి కాదన్నారు.ఈ ప్రాంతంలో 95 శాతం శ్రమజీవులు,రైతులు నివసిస్తున్నారని అంతర్జాతీయ యోగా కేంద్రం అభివృద్ధి చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదనేది కార్పొరేట్ యజమానులకు,పెద్దపెద్ద సెలబ్రిటీలకు పార్టీలు నడుపుకోనే కేంద్రంగా మారుతుందే తప్ప ప్రజలకి ఎలాంటి ఉపయోగం లేదన్నారు.యోగా కేంద్రం అభివృద్ధి కావడం వల్ల ప్రజల ఆరోగ్యం ఎంత మేరకు మెరుగు పడదని ప్రశ్నించారు.ఈ రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలను ప్రభుత్వమే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వస్తే పేదలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులోకి వచ్చేదన్నారు.కూటమి ప్రభుత్వం కార్పొరేట్ విధానాలను అవలంబిస్తూ ప్రజల ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే పనిలో ఉందని,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన ఆలోచన మార్చుకోవాలని,పేదల ఊటీని ప్రజలకు దూరం చేయొద్దని కోరారు.పతాంజలి కంపెనీకి హార్శిలీహిల్స్ ను అప్పగించే ప్రయత్నం ఆపకపోతే ప్రజా అగ్రహం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మనోహర్ రెడ్డి,మురళి,తంబయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## పంజం సుకుమార్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కావరలక్ష్మి, మాజీ మంత్రి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలం, అనంత రాజుపేట తూర్పుపల్లి గ్రామ వ్యవసాయ శాఖ సలహా మండలి మాజీ చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి అకస్మాత్తుగా మరణించారని తెలుసుకొని వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన లిప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ,రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

నిన్నటి రోజున మృతి చెందిన వైస్సార్సీపీ సినియర్ నాయకులు, అన్నమయ్య జిల్లా మాజీ వ్యవసాయ సలహా మండలి చైర్మన్, డాల్ఫిన్ డేల్ స్కూల్ అధినేత పంజం సుకుమార్ రెడ్డి భౌతికాయానికి ఈరోజు ఉదయం అనంతరాజంపేట తూర్పుపల్లి గ్రామం నందు, పూలమాల చేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన లిమాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్న వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి %ద% నియోజకవర్గ ఇన్చార్జ్%ద% మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ,మాజీ డిప్యూటీ సీఎం ఎస్బి అంజద్ భాష , రాజంపేట మాజీ శాసనసభ్యురాలు సీనియర్ నాయకులు కొండూరు ప్రభావతమ్మ ఈ కార్యక్రమంలో, కడప పార్లమెంట్ నియోజకవర్గల పరిశలకులు కొండూరు అజయ్ రెడ్డ,పుల్లంపేట ఎంపీపీ ముద్ద బాబుల్ రెడ్డి , యువనాయకులు పంజం సందీప్ రెడ్డి గారు, వైస్ ఎంపీపీ ధ్వజా రెడ్డి ఉపసర్పంచ్ తోట శివసాయి జడ్పీటీసీ రత్నమ్మ,తల్లెం భరత్ రెడ్డి,ఎంపీటీసీ బందారు మల్లికార్జున,విజయకుమార్ రెడ్డి,చెవ్వు శ్రీనివాసులు రెడ్డి,వతలూరు సాయికిషోర్ రెడ్డి,భారీగా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.



## ములకలచెరువు,పాతములకలచెరువు గ్రామాధ్యక్షులుగా కట్టా హరి, శివ ప్రసాద్



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు, పాతములకలచెరువు గ్రామ అధ్యక్షుల ఎన్నిక శనివారం తంబళ్లపల్లి టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డి ఆదేశాల మేరకు ములకలచెరువు మండల గ్రామ కమిటీ పరిశీలకులు మేకల రెడ్డిశేఖర్ ఆధ్వర్యంలో ములకలచెరువు, పాత ములకలచెరువు గ్రామంలో నూతన కమిటీ గ్రామ ప్రజలు, గ్రామ నాయకులు, మరియు గ్రామ కార్యకర్తల సమక్షంలో గ్రామ అధ్యక్షుడుగా ఎం. శివప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గ్రామ ఉపాధ్యక్షులు డి.రెడ్డెప్ప,ప్రధాన కార్యదర్శి,ఎం. వేణుగోపాల్ కార్యనిర్వాహక కార్యదర్శులుగా జి.ఆదినారాయణ, జి.బాషా, పి.రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శులు,జి.ఆదినారాయణ,బి.సురేష్ ఆచారి,టి.ఆదినారాయణ, కోశాధికారి, డి.సుధాకర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త మంత్రి గిరిధర్ రెడ్డి, టీడీపీ నాయకులు గుత్తికొండ త్యాగరాజు, కేవీ రమణ, ఎర్రగుడి సురేష్,భజంత్రి రామాంజులు, గంగాదేవి,సుభాన్, రమణారెడ్డి, కట్టా హరి,గౌతమ్ యాదవ్, గణేష్,చాంద్ బాషా,పాల రాము, మునిస్వామి, ప్రతాప్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డిను సన్మానించిన టీడీపీ శ్రేణులు



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకుపీలేరు మండల అధ్యక్షులుగా వారణాసి శ్రీకాంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ ఎన్ అమర నాథ రెడ్డి పలు మార్లు ఎన్నిక కావడంతో ఎర్రగుంట్ల పల్లె గ్రామ టీడీపీ శ్రేణులు ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడి, మండలంలో తమ వంతు కృషి చేసి బలోపేతం చేస్తూ, కార్యకర్తలకు అండగా ఉండి అందరిని కలుపుకునే స్వభావంతో ముందుకు నడిపిస్తున్న మాకు గుర్తించి మళ్ళీ గౌరవమైన పదవిలో కొనసాగించడం ఎంఎల్ఏ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా ఇక మీద కూడా పార్టీ కోసం, తమ వంతు కృషి చేస్తూ బలోపేతం దిశగా ముందుకు నడిపిస్తామన్నారు.ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, ప్రభాకర్ రాజు, దిన చంద్రారెడ్డి రెడ్డి, పసల రెడ్డి శేఖర తదితరులు పాల్గొన్నారు

## మిట్స్‌లో క్వాంటం న్యూరోమార్ఫిక్ అంశంపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

– ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీఅండ్‌సైన్స్(మిట్స్‌కళాశాల)లోని కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం (జేఎన్టీయుఏ), ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్‌తో కలిసి క్వాంటమ్ న్యూరోమార్ఫిక్ కంప్యూటింగ్ ఫర్ సస్టైనబుల్ జనరేటివ్ ఏ.ఐపై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్.డీ.పి)ను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.సురేంద్రన్,పుదుచ్చేరిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూరోమార్ఫిక్ కంప్యూటింగ్ లో ఉద్భవిస్తున్న ధోరణులుజనరేటివ్ ఏ.ఐని అభివృద్ధి చేయడంలో దాని పాత్రపై అంతర్దృష్టులను పంచుకున్నారు.క్వాంటం కంప్యూటింగ్, న్యూ రో మార్ఫిక్ ఇంజనీరింగ్ స్థిరమైన ఏఐ నమూనాల అత్యాధునిక రంగాలలో ఫ్యాకల్టీ సభ్యుల జ్ఞానం బోధనా సామర్థ్యాలను పెంపొంది ంచడం ఈ ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్తలు పరిశ్రమ నిపుణుల నుండి నిపుణుల సెషన్‌లు ఉంటాయి,మానవ మెదడు నుండి ప్రేరణ పొందిన వినూత్న గణన నమూనాలు, శక్తి-సమర్థవంతమైనఏఐ పరిష్కారాలు క్వాంటం-ప్రేరేపిత అల్గోరిథంలపై అవగాహన కల్పించారు.ఆరోగ్యసంరక్షణ,ఆర్థికంమీడియా విద్య వంటిరంగాలనుప్రభావితం చేసేలా జనరేటివ్ ఏఐ వేగంగా అభివృద్ధి చెందింద న్నారు. పెద్దఎత్తున జనరేటివ్ మోడల్‌లకు శిక్షణ ఇవ్వడంతరచుగాఅపారమైనశక్తి గణన ఖర్చులతో కూడుకున్నది అని అన్నారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి,కన్వీనర్ డాక్టర్ నిధ్యా తదితరులు పాల్గొన్నారు.

## ఊటుకూరులో ఉచిత మెడికల్ క్యాంప్



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** రాజంపేట మండలం ఊటుకూరు గ్రామపంచాయతీలో శనివారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. మన్నేరు లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో శ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఈ మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేయించి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికి బిపి, షుగరు ఇంకా ఇతరత్రా వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించారు.మందులఅవసరమైనవారికి ఉచితంగా మందులు అందజేశారు. తమ గ్రామానికి వచ్చితమ గ్రామంలోని ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు ఉచిత మందులు అందజేసిన శ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారికి మన్నేరు లక్ష్మీనరసయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కె ఎస్ నరసింహులు,పెదకాలసుధాకర్, ఉదయగిరి రమణ, కారుమంచి శివయ్య, ఊటుకూరు సర్పంచ్ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం నుంచి రాష్టానికి రావాల్సింది కొండంత అయితే, ఇచ్చింది గోరంత : తులసి రెడ్డి



**రాజంపేట మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ -6 హామీలలో నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకే పెన్షన్ హామీలను ఎప్పటినుండి అమలు చేస్తారో ప్రజలకు స్పష్టం గా చెప్పాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్. నార్రెడ్డి తులసి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రాజంపేట ఆర్ అండ్ బి అన్నమయ్య అతిథి గృహంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు అరచేతిలో కైలాసం చూపిస్తున్నారని కూటమి అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం సూపర్ -6 పథకాలు అన్నారు. ఈ పథకాల అమలుకు ముందుకు రావడం లేదన్నారు. డబల్ ఇంజిన్ సర్కార్ అప్పుల్లో, బాదుడు లో దూసుకుపోతుందని, అభివృద్ధిలో చతికల పడిందన్నారు. వైకాపా టిడిపి పార్టీలు రాష్ట్రానికి సవతుల పోరుగా మారింది దొందు దొందుగా మారాయి అన్నారు. రాజంపేట అన్నమయ్య ప్రాజెక్టు కాంగ్రెస్ హయాంలో నిర్మాణం పూర్తయింది అన్నారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అన్నమయ్య ప్రాజెక్టు గేట్ల మరమ్మతులకు గ్రీసు పూసేందుకు డబ్బులు లేక గేట్లు కొట్టుకుపోయాయని, అనంతరం పర్యావసారంగా ప్రాజెక్టు కొట్టుకుపోయిందన్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయిన, అన్నమయ్య డ్యాం గురించి అతిగతి లేదన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సింది కొండంత అయితే, ఇచ్చింది గోరంత అన్నారు. 11 సంవత్సరాలుగా రాష్ట్రంలో బిజెపి చేతులు ముఖ్యమంత్రులు కీలుబొమ్మలుగా ఉన్నారన్నారు. బి అంటే బాబు, జె అంటే జగన్,పి అంటే పవన్లు కీలుబొమ్మలై, ఏమీ సాధించలేకపోయారన్నారు. దేశంలో బిజెపిని కాంగ్రెస్‌ను చూశారు, రాష్ట్రంలో టిడిపి వైసిపిలను చూశారు, ఈ రాష్ట్రం బాగుపడాలంటే కాంగ్రెస్ రావాలని ప్రజలు ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూల భాస్కర్, అత్యంజేరి శ్రీనాథ్, రాజంపేట మండల శాఖ అధ్యక్షుడు మహదేవయ్య,ఒంటిమిట్ట మండల శాఖ అధ్యక్షుడు గురవయ్య, సేవాదళ్ అధ్యక్షురాలు విజయ కుమారి, శివయ్య నాయుడు, నాగూరు, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, శేఖర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై వర్క్ షాప్






**రైల్వేకోడూరు,మేజర్ న్యూస్** : రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ కమీషనర్ ఆఫ్ కాలెజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాలమేరకుకళాశాలప్రిన్సిపాల్‌డాక్టర్ యం భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ అనే అంశం పై ఒక రోజు వర్క్ షాప్ ను కళాశాల కంప్యూటర్ సైన్స్,కంప్యూటర్ అప్లికేషన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వర్క్ షాప్ నకు రిసోర్స్ పర్సన్స్‌గా అస్సాంలోని తేజాపూర్ సెంట్రల్ యూనివర్సిటీ కంప్యూ టర్ సైన్స్ డైరెక్టర్ యం రామకృష్ణ,ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె యామిని జ్యోత్స్న లు హాజరై మాట్లాడు ఆధునిక యుగంలోఈఆర్టిఫిషియల్‌ఇంటెలిజెన్స్ అనేది చాలా కీలకం అన్నారు. ఈ వర్క్ షాప్ కు 20 మంది అధ్యాపకులు 50 మంది విద్యార్దులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి రమేష్,కళాశాలకంప్యూటర్‌సైన్స్‌లెక్చరర్ జి దయానందం కంప్యూటర్ అప్లికేషన్స్ లెక్చరర్ జి సౌజన్య, అధ్యాపకులు,విద్యార్దులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్‌ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ 15వ వార్షికోత్సవ వేడుకలు




**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** మండలంలోని అనంత రాజుపేట పంచాయతీలో ఉన్న డాక్టర్ వైఎస్‌ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ 15వ వార్షికోత్సవ వేడుకలు కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎం మాధవి ,ఆర్టికల్చర్ డీన్ హాజరయ్యారు. కళాశాల అసోసి యేట్ డీన్ డాక్టర్ పి టి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యాపరమైన సాంస్కృతిక విజయాలను వివరించారు. హార్టికల్చర్ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పాటలు ప్రేక్షకులను ఎంతో అలరించాయి. డాక్టర్ ఎం మాధవి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు చదువుతో పాటుక్రీడలుపాటలునృత్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం చాలా అవసరమని అన్నారు . ఇది వారి వ్యక్తిత్వ వికాసానికి దోహద పడుతుందని చెప్పారు. జాతీయస్థాయిలో, అంతర్ కళాశాల ఆటల పోటీలలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవాలని అప్పుడే సమాజ ంలో గుర్తింపు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదరున్నీసా డాక్టర్ రూత్, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు

### సిద్ధవటం మండల ఎస్సై మహమ్మద్ రఫీ

**సిద్ధవటం,మేజర్ న్యూస్** : మండలంలోని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై కేసులు నమోదు చేశామని ఎస్ఐ మహమ్మద్ రఫీ తెలిపారు ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన శనివారంమాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న 6 మందిపై కేసులు నమోదు చేసి ఒక్కొక్కరికి 200 చొప్పున జరిమానా విధించామని తెలిపారు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని ఇతరులకు ఇబ్బంది కరంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కల్పిస్తే చర్యలు తప్పవని అన్నారు ఈ కార్యక్ర మంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ, స్వయ సేవా సమితి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**సిద్ధవటం,మేజర్ న్యూస్** : నిజాయితీగా ఒక మంచి వ్యక్తి నిర్మాణం కొరకు మంచి భావన స్ఫూర్తి తీసుకొచ్చే విధంగా రాష్ట్రీయ స్వయ సేవా సమితి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు మండల కేంద్రమైన సిద్ధవటం ఎగువపేట బ్రాహ్మ వీధి సమీపన పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ ప్రాం గణంలో శనివారం సాయంత్రం నిర్వహించారు ఈ కార్యక్రమంలో 18 గ్రామ పంచాయతీల ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ సేవ కార్యనిర్వహకుడు వేణుగోపాల్ రాజు మాట్లాడుతూ నిజాయితీగా ఒక మంచి వ్యక్తి నిర్మాణం కొరకు మంచి భావనస్ఫూర్తి తీసుకొచ్చే విధంగా పల్లె ప్రాంతాల్లో భావన తీసుకురావాలని కొన్ని మతాలకు చెందిన వారు ఏ విధంగా స్నేహభావంతో ఐక్యంగా ముందుకెళ్తున్నారో అదేవిధంగా మనమందరం మంచి మనసుతో నిజాయితీగా మంచి నిర్మాణ పనులు చేస్తామనిఅన్నారుఈకార్యక్రమంలోస్వయంసేవ సభ్యులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడి భరించలేకున్నాం

### సెలవు పై వెళ్లనున్న పంచాయతీ కార్యదర్శులు

**రైల్వేకోడూరు,మేజర్‌న్యూస్ :**

రైల్వే కోడూరు మండలంలో పనిచేస్తున్న గ్రామ కార్యదర్శులు విపరీతమైన టెన్షన్‌తో కూడిన పనులను కార్యదర్శులకు అప్పజెప్పడంతో తీరిక లేకుండా ఉద్యోగాలు చేయలేకున్నామని శుక్రవారం గ్రామ కార్యదర్శులు ఇన్చార్జి ఎంపీడీవో సిహెచ్ నాగార్జునకు సెలవుల పత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు చేయ వలసిన పనులను కూడా మేమే చేయాలని అప్పజెప్పడం తో తీవ్రంగా మానసిక ఒత్తిడికి గురై సమయానికి భోజనం తినే సమయం కూడా సరిపోవటం లేదని మనస్థాపం చెంది రెండు రోజులపాటు సెలవు పెట్టి సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ వద్ద నిరసనను తెలియ జేసి ఉద్యోగాలలో ఉండాలో లేక వెళ్ళిపోవాలో అన్న తీర్మానంతో సెలవులు పెట్టినట్లు స్థానిక కార్యదర్శులు మహేష్,హరితమ్మ,లక్ష్మయ్య, దొరబాబు,జ్యోతి,దుగ్గిరెడ్డి,ప్రసన్న, సురేష్ తదితరులు ఆవేదనతో వెలుబుచ్చారు.

## ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక




**ఓబులవారిపల్లి , మేజర్ న్యూస్ :**
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ నియామకానికి జిల్లా ఇన్చార్జ్ దాని యల్ మాదిగ, ఎంఎస్‌పి జాతీయ నాయకులు వెలగచర్ల శివయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్‌రాష్ట్రకార్యదర్శివెంబడి రాధాకృష్ణ మాదిగ, గౌరవ అధ్యక్షులు రాజేంద్ర,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండల అధ్య క్షుడుగా ఇందుకూరు శివకుమార్, మండల ఉపాధ్యక్షుడు మినుకు చంగల్ రాయుడు, కార్యదర్శి కార్యవర్గ సభ్యులు, సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం మాదిగ జాతిఉద్దేశించి నాయకులు మాట్లాడారు. రాజకీయంగాఆర్థికంగా సామా జికంగా ఎదగాలంటే మన సామాజిక వర్గానికిగుర్తిం పుఎంతో అవసర మని అందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పోరాడి సాధించుకోవా లని పిలుపునిచ్చారు. జూలై 7 న ఎమ్మార్పీ ఎస్ ఆవిర్భావ దినోత్స వాన్ని ఘనంగా జరు పుకోవాలనిసూచించారు. ఈ కార్యక్రమా నికి నియోజకవర్గ బీసీవై పార్టీ ఇంచార్జ మహేష్ ఎమ్మార్పీఎస్‌నియోజకవర్గ నాయ కులునగరి పాటిచెంగయ్య,పోలిహరి,మండల నాయకు లుమినుకుమల్లి,రాజేంద్రతదితర నాయకు లు, అభిమానులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నేడు రాజంపేటలో తెలుగు సినిమా పాటలు పోటీలు

**రాజంపేట, మేజర్ న్యూస్ :**
నేడు రాజంపేటలో ఆదివారం ఉదయం నుండి రాష్ట్ర స్థాయి క్లాసికల్ మ్యూజిక్ లలిత సంగీత, తెలుగు సినిమా పాటల పోటీలను కళాంజలి సంస్కృతిక సంస్థ నిర్వహించ నున్నట్లు ఎస్ కళాంజలి, కార్యదర్శి విజయ కళ్యాణ్ తెలిపారు. నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం 79వ జయంతిని పురస్క రించుకొని శాస్త్రీయ లలిత భక్తి పాటలు, సినిమా పాటల పోటీలు నిర్వహిస్తున్నా మన్నారు. అమరగాయకులు ఘంటసాల, ఎస్పీబాలసుబ్రహ్మణ్యం,ఇతర సినీగాయకులు గానంచేసిన పాటలు పాడవచ్చునని మహిళలు, సినీ గాయని మణులు పాటలు పాడవచ్చునని తెలిపారు. కనీసం 25మంది పైగా పాల్గొనే సినిమా పాటల పోటీల అంశంలో నగదు బహుమతులను విజేతలకు పంపిణి చేస్తామన్నారు. ప్రతి అంశంలో 5 స్థానల్లో విడివిడిగా పర్మినెంట్ షీల్డ్, తోపాటు విన్నర్ సర్టిఫికెట్లు ఇస్తామన్నారు.నగదు బహుమతులుగా ప్రథమ విజేతకు రు 3.000, ద్వితీయ విజేతకు రు 2.000, తృతీయ విజేతకు రు 1.000, రెండు కన్స్ లేషన్ స్థాల్లో విజేతలకు రు.500 వంతున నగదుఅందజేస్తారు.సుదూరజిల్లాల కళాకా రులువారి రాకను 9490884300- 9966 767733ఫోన్‌ద్వారాతెలపాలన్నారు. మీడి యామిత్రులుఈన్యూస్‌నిప్రచురించగల రుమీ డియామిత్రులందరూహాజరు కాగలరు సాయ ంత్రం బహుమతుల కార్యక్రమం జరుగును.

## పంజం సుకుమార్ రెడ్డికి నివాళులర్పించిన మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష

**రైల్వే కోడూరు ,మేజర్ న్యూస్ :** వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీసీనియర్‌నాయకులు, వ్యవసా యశాఖమాజీసలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి పార్థివదేహానికి నివాళులు అర్పించిన మాజీ ఉప ముఖ్యమంత్రి అం జాద్‌బాషా, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు అన్వర్ బాషా, నాయకులూ శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్‌తోటశివసాయి, ముజీబ్, ఇలియాజ్. ఎంపీటీసీ అబ్దుల్ రౌఫ్,షఫీ, శివప్రసాద్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



## మహాన్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

– మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తెలంగాణలోని ఓ రాజకీయ పార్టీ తప్పులను ఎత్తిచూపిన నేపథ్యంలో హైదరాబాద్ మహా న్యూస్ కేంద్ర కార్యాలయంపై టిఆర్ఎస్ పార్టీ నేతలు,కార్యకర్తలు దాడికి పాల్పడడం హేమమైన చర్యని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా ప్రజల పక్షాన నిలబడి వాస్తవాలను ప్రసారం చేస్తున్న మహాన్యూస్ టిఆర్ఎస్ నేతలు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా ప్రధాన భూమిక పోషిస్తున్న విషయం టిఆర్ఎస్ పార్టీ నేతలు గుర్తించాలని,మీడియాపై దాడి గుండాగిరికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోర్త్ ఎస్టేటుగా పిలవబడేమీడియాపైదాడిఅంటే ప్రజాస్వామ్యం మీద దాడి చేసినట్లేనని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి చర్యలను ఎవరు సమర్థించరని,తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా తీవ్రంగా ఖండిస్తున్నానని స్పష్టం చేశారు.


## జూలై 4న మండల సాధారణ సర్వసభ్య సమావేశం

ఎంపీడీవో రాధాకృష్ణ



**నందలూరు మేజర్‌న్యూస్:** జూలై 4వ తేదీన నందలూరు మండలం నందు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి అధ్యక్షత న నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో రాధాకృష్ణ పత్రికా ముఖంగా తెలిపారు. ఈ సమావేశంలో మండల పరిషత్ సభ్యులు, జిల్లా పరిషత్ సభ్యులు , సర్పంచులు, మండలం లోని అన్నిశాఖలఅధికారులుపాల్గొనాలనిఆదేశాలు జారీచేసింది.


## నందలూరు రైల్వే ఇన్స్టిట్యూట్ ఎన్నిక ఏకగ్రీవం


కార్యదర్శిగా ఎన్నికైన బొమ్మి సందీప్

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు రైల్వే ఇన్స్టిట్యూట్ అభివృద్ధి కోసం ఏకమైన రెండు రైల్వే కార్మిక సంఘాలు. గుంతకల్ డివిజన్ పర్సనల్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ రేపు నెల ఏడవ తేదీన రైల్వే ఇన్స్టిట్యూట్ ఎలక్షన్ జరుపుటకు నిర్ణయించినారు. ఎలక్షన్స్ కొరకై రెండు యూనియన్ ల నాయకులు కూర్చొని ఒకరి కొకరు చర్చించు కొని ఎలక్షన్స్ లేకుండాఒక టర్మ్ (రెండు సంవత్సరాలు)ఒక యూనియన్ఇంకొకటర్మ్ఇంకొక యూనియన్ ఉండేటట్లు రాజీ కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ వారు మొదటి విడతగా రైల్వే ఇన్స్టిట్యూట్ పాలకవర్గ కమిటీ సభ్యులుగా 2025 జూన్ నుండి 2027 జూన్ వరకు ఉందురు. ఈ రెండు సంవత్సరాలకు గాను రైల్వే ఇన్స్టిట్యూట్ కు సెక్రటరీగా మజ్దూర్ యూనియన్కార్మికుడుబొమ్మి సాయి సందీప్, జాయింట్ సెక్రటరీగా ఆకుల నాగరాజు ట్రెజరగా మజ్దూర్ యూనియన్ కార్మికుడు షేక్ షా వల్లీ,మరియు కమిటి మెంబెర్స్‌గా యూనియన్ మెంబెర్స్ బి . వి.శివ కుమార్ రాజు,జి.సతీష్, సి.వెంకటేశ్వర్లు, ఈ.సుబ్రమణ్యం,బి. సిద్దయ్య, కె.సుబ్బరాయుడు లను యూనియన్ నాయకులు ఎన్నుకున్నారు.

## నేడు ఏజే వైద్యశాలలో ఉచిత వైద్యపరీక్షలు

**పీలేరు మేజర్‌న్యూస్ :** పంచాయతీ కార్యాలయం ఎదుట మల్లెల వీధిలో నేడు ఏజే వైద్యశాలలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను కూడా సరఫరా చేస్తామని ప్రముఖ వైద్యులుడాక్టర్ ఎస్ కేఅలీమ్ , డాక్టర్ డి జెన్నీఫర్ శనివారం తెలిపారు. మా వైద్యశాలలో కీళ్లు, ఎము కలు, నడుము నొప్పి,పిండి కట్టు, పాము కాటు, తేలుకాటు, కీళ్ల మార్పిడి, బిపి,షుగర్, గుండె నొప్పి, అస్తమా, రక్తహీనత, విష జ్వరాలకు వైద్యం చేస్తామనివారు తెలిపారు. ఇది ఇలా ఉండగా ఈ వైద్యశాల ప్రారంభించి 8 నెలలు కావస్తున్నది. అనధి కాలంలోని మంచి గుర్తింపు తెచ్చుకున్నది. రోగుల నుంచి అధిక ఫీజులుతీసుకోవడం లేదు, వీరిద్దరి హస్తవాసి బాగున్నది. అత్య ఆధునిక పరికరాలు ఉన్నాయి. స్థానికులే కాకుండా దూర ప్రాంతాల వారు కూడా ఈ వైద్యశాలకు వచ్చి వైద్యం చేయించుకుని పోతున్నారు.



## జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి : పెద్దిరెడ్డి పిలుపు



**పీలేరు మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాల పాలనలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన విషయాన్ని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం చేయాలని మాజీ మంత్రి, పుంగనూరు శాసనసభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన నేటి దినపత్రిక సూర్య విలేకరితో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే ఐదు లక్షల ఇంటి నివేశ స్థలాలు, తెల్లవారితే ప్రతి నెల ఒకటవ తేదీ వారి ఇండ్ల వద్దకే పెన్షన్ల పంపిణీ కై వాలంటీర్ల నియామకం, రైతు సంక్షేమానికి ప్రతి రెవిన్యూ గ్రామానికి రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్లు, గ్రామ సచివాలయాలు,పాఠశాలలునాడు నేడు, విద్యార్థులకు అమ్మ ఒడి, రైతు భరోసా, వైయస్సార్ ఆసరా, జలయజ్ఞ, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, వాహన మిత్ర, నాయి బ్రాహ్మణులకు, రజకులకు వీరందరికీ ప్రతి సంవత్సరం పదివేల రూపాయలు పంపిణీ చేశారని ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు సంవత్సర పాలనలో సూపర్ సిక్స్‌లలో మూడు మాత్రమే అమలు చేశారని మిగిలిన వాటిని గాలికి వదిలేసారని కేవలం బియ్యం కార్డులకు దరకాస్తు పెట్టుకోమని చెప్పారని నూతన పెన్షన్లు గాని, ఇండ్ల పట్టాలు గాని ఇంతవరకు మంజూరు చేయలేదని ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లేలా కార్యకర్తలకు వైయస్సార్ పార్టీ సర్పంచులకు, జడ్పిటిసి లకు, ఎంపీటీసీలకు, ఎంపీపీ లకు మాజీ డైరెక్టర్లకు, పిలుపు ఇస్తున్నానని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.

## వాటర్ ప్యూరిఫైయర్ వితరణ



**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేట మండలం బ్రాహ్మణపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు పనిచేసి అందరి అభిమానాన్ని సంపాదించిన విజయ్ కుమారి ,లక్ష్మీ ప్రసన్న దాతృత్వంతో విద్యార్థులకు తాగునీటి శుద్ధి యంత్రం పాఠశాలకు వితరణగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ పాఠశాలో విద్యార్థులకు తాగునీటి కొరకు ప్రతిరోజు బయట నుంచి కొనుక్కొని రావడం జరుగుతున్నదని , ఈ విధంగా మేడం సహకరించడం వల్ల విద్యార్థులకు తాగునీటి కొరత తప్పిందని వారిని అభినందించడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యా యులు సుబ్బ నరసమ్మ, రమణ ,రమణమూర్తి లు మాట్లాడుతూ ఈ విధంగా పిల్లలకు చేసేటువంటి సేవ మాధవ సేవతో సమానంగాభావించవచ్చునిచెప్పడంజరిగింది. పాంశాలతరపునమేడంకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## మద్యం నిలువ గోడౌన్లలో అవకతవకలు జరిగే అవకాశమే లేదు

– మదనపల్లె మద్యం డిపో మేనేజర్ వాల్మీకి శ్రీనివాస్ స్పష్టం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న మద్యం నిలువ గోడౌన్లలో అవినీతి,అవకతవకలు తావు లేదని మదనపల్లె మద్యం డిపో మేనేజర్ వాల్మీకి శ్రీనివాస్ స్పష్టం చేశారు. శనివారం పుంగనూరు రోడ్డులోని మద్యం నిలువ గోడౌన్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు అంశాలను వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ లిక్కర్ బాటిల్స్ డ్యామేజీలపై తప్పుడు లెక్కలు చూపుతున్నారంటూ పలు ఆరోపణలు వచ్చాయని,కానీ ఇందులో వాస్తవం లేదన్నారు. ప్రతిరోజు బాటిల్స్ బ్రేకేజీని ఆన్లైన్ నందు నమోదు చేయడం జరుగు తుందన్నారు. ఇందులో రెండు రకాల వేస్టేజస్ ఉంటాయన్నారు. ట్రాన్సిక్ వేస్టేజెస్ (ట్రాన్స్ పోర్ట్ సమయంలో) ఉంటుందని వీటిని ఫామ్-1లో నమోదు చేస్తామన్నారు. అలాగే హ్యాండ్లింగ్ వేస్టేజెసును ఫామ్-2లో నమోదు చేస్తామన్నారు. బ్రేక్ అయిన బాటిల్స్ అన్నింటిని నిలువ ఉంచి ఒకటి నుండి రెండు నెలల వ్యవధిలో మధ్య డిసిఇ అధికారికి నివేదిక పంపడం జరుగుతుందన్నారు. వారి ఆదేశాల మేరకు స్థానిక ఎక్సైజ్ అధికారి సమక్షంలో వీటిని ధ్వంసం చేయడం జరుగుతుందన్నారు. ఇందులో ఎటువంటి గోప్యత లేదని స్పష్టం చేశారు. దీనిపై ఎటువంటి విచారణకైనాతాముసిద్ధంగా ఉన్నామన్నారు. ఒకవేళ ఎవరికైనా ఏమైనా అనుమానాలుఉంటేగౌడౌన్ వద్దకు వచ్చి పరిశీలించు కోవచ్చునన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పకడ్బందీగా మద్యం తయారీ,సరఫరా ప్రక్రియ నిర్వ హిస్తోందని ఇందులో అవినీతికి పూర్తిగా అవకాశమే లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్టోర్ ఆఫీసర్ యు.నరేంద్ర పాల్గొన్నారు.

## 25వ రోజుకు చేరిన మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె

– చెవిలో పూలుపెట్టుకుని కార్మికులు నిరసన




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె శనివారం 25 రోజుకు చేరుకుంది. ఈ సంద ర్భంగా కార్మికులు చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో 52 రోజులుగా సమ్మె చేస్తున్న నిన్నటి దినం విజయవాడలో గల సీడీయంఏ ఆఫీసును కార్మికులు ముట్టడించిన కూడా తమ సమస్యలను పట్టించుకోకుండా వివిధ కారణాలు చెప్పి మాకు చెవిలో పూలు పెట్టే కార్యక్రమం చేస్తున్నందున తాము కూడా చెవిలో పూలు పెట్టుకొని నిరసనతెలుపుతున్నామనిచెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాలయాపన చేయకుండా తమ న్యాయమైన డిమాండ్లు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అన్ని కార్మికులకు వర్తింప జేయా లని అలా చేయని పక్షంలో రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు శనివారం రాత్రి నుండి స్ట్రీట్ లైట్లు నిలుపుదల చేస్తామని 30వ తేదీ నుండి నీటి సరఫరా బంద్ చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్‌జేఏసీనాయకులు ఎస్.కె.రెడ్డప్ప, నాగరాజు, బాబు, బాలకృష్ణ ,గోపాలకృష్ణ, సజాద్, కుమార్, రాజేశ్వరి,కన్నయ్య ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు

# రక్తదానం చెయ్యడం ప్రతి ఒక్కరి బాధ్యత



– డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ – అత్యవసర పరిస్థితిలో గర్భిణీ స్త్రీకి రక్తదానం

**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** నిన్న రాత్రి అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రక్కన లక్కీ రెడ్డి పల్లె కు చెందిన అమీనా బీ అనే గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రి నందు అత్యవసర సమయంలో (ం) రక్తం అత్యవసరమని పేషెంట్ వారు హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ ఆర్గనైజషన్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్‌ని సంప్రదించగా సాదిక్ అనే యువకుడు చేత శ్రీ దీప బ్లడ్ బ్యాంక్ నందు(ం)రక్తదానంచేయించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ మాట్లాడుతు రోగ నివారణ గమ్యంగా పెట్టు కుని ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే పద్ధతిని రక్తదానం అంటారు అన్ని దానాల్లోకెల్లా మిన్న రక్తదానం ఎందుకంటే... ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి రక్తం ఇచ్చి ప్రాణం కాపాడడం అంటే అంతకన్నా పరోపకారం ఏముంటుంది. అన్నదానం విద్యాదానం చెయ్యాలన్నా ప్రాణమున్నంత వరకే మనిషికి చేస్తాం అలాంటి ప్రాణాలను నిలబెట్టే మహోత్తర దానం రక్తదానం. రక్తదానం సేవ మాత్రమే కాదు ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలిసమయానికిరక్తంఅందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు అలాంటి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేస్తే మానవత్వమే మీకు పాదాభివందనం చేస్తుందనితెలియజేశారు.ఎవరికైనా అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉంటే రక్తదాతలుస్వచ్ఛందంగా ముందుకు రావాలి, ప్రాణాపాయస్థితిలో రక్తదానం చేస్తే ఆపదలో ఉన్నవారిని కాపాడుకోవచ్చు కష్టాల్లో ఉన్న వారిని కాపాడుకోవడం కనీస మనిషి ధర్మం ఇది తెలుసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలిఅనితెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ కిలక సభ్యులు టెక్నీషియన్ , తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణకు ఉచిత మందు పంపిణీ

పశు వైద్యాధికారి విక్రమ్ రెడ్డి



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మండలంలో గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం శరవేగంగాచేపట్టినట్లుమండలపశు వైద్యాధికారి విక్రమ్ రెడ్డి తెలిపారు. శని వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 26 నుండి మండలంలోని 85 వేల గొర్రెలు, మేకలకు వైద్య సిబ్బందిచే గొర్రెల పెంపకందారుల ఇంటికి వెళ్లి నట్టల నివారణ మందు తాపించడం జరుగుతుంద న్నారు.ఈకార్యక్రమం జులై 10వ తేదీ వరకు జరుగుతుందని గొర్రెలనట్టలనివారణమందుతప్పిస్తే గొర్రెలు ఆరోగ్యంగా ఉండటమే కాక వేగంగా బరువు పెరగడంతోపాటుసకాలంలోఈనడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమానికి గొర్రెలు కాపర్లు సహకరించాలని కోరారు.

# అన్నమయ్య జిల్లా వైఎస్సార్సీపీలో ఉప్పొంగుతున్న ఉత్సాహం

– వైకాపా మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా హర్షం





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఇటీవల వైకాపా అధినేత,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశం,శుక్రవారం రాయచోటిలో జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంతో అన్నమయ్య జిల్లా వైఎస్సార్సీపీలో నూతనోత్సాహం నెలకొందని వైకాపా మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ రాయచోటిలో జరిగిన వైసీపీ జిల్లా కార్యవర్గ సమావేశం విజయవంతంగా ముగిసిందని హర్షం వ్యక్తం చేశారు.తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించిన సుగవాసి బాలసుబ్రమణ్యం వైఎస్ఆర్సిపిలో చేరడం అదనపు బలమన్నారు.ఆ సమావేశంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలను సన్మానించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటినుంచే మైనార్టీ విభాగాన్ని బలోపేతం చేసి 2029లో మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకునేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# బేపారి బషీర్ ఖాన్‌ను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాయచోటి పట్టణానికి చెందిన వైఎస్ఆర్ సిపి మైనారిటీ సీనియర్ నాయకుడు బేపారి బషీర్ ఖాన్ ను శనివారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. వారి కుమారుడు బేపారి మహమ్మద్ ఖాన్ తో ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్ సిపి నాయకులు షబ్బీర్, గౌస్ ఖాన్, అన్న సలీం, రియాజ్, విజయభాస్కర్, ఖలీల్, కొత్తపల్లె ఇంతియాజ్, జబీవుల్లా, బేపారి అసద్, ఖలీల్ బేగ్ తదితరులు పరామర్శలో పాల్గొన్నారు.

# కార్పొరేషన్ రుణాలు అర్హులకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలి

– బీవైఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పునీత్ డిమాండ్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న రుణాలను అర్హులకు వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్యాలయం వద్ద బహుజన యువసేన బివైఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వివిధ కులాలు,సంఘాలు రంగాలలో బలహీనవర్గాల ఆర్థిక అభివృద్ధి కొరకు,ఆర్థిక సహాయం అందించాలని సదుద్దేశంతో కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుంద న్నారు.అంతటి మంచి ఉద్దేశంతో ప్రారంభించిన కార్పొరేషన్ రుణాలు మదనపల్లిలో మాత్రం అర్హత కలిగిన సామాన్య ప్రజలు,బలహీన వర్గాల ప్రజలకు అందకుండా కేవలం అధికార పార్టీ నాయకులు సిఫార్సు చేసిన వారి పేర్లను మాత్రమే జాబితాలో చేర్చి పంపుతున్నారని ఆరోపించారు.సాధారణంగా దరఖాస్తు చేసుకున్న అనంతరం దరఖాస్తుదారులు అందరినీ ఇంటర్వ్యూల పేరుతో పిలిపించి,అక్కడ సెలక్షన్ చేస్తామంటూ గోల్మాల్ చేస్తూ దరఖాస్తు చేసుకొని ఇంటర్వ్యూలకు హాజరైన వారి జాబితాను అధికార పార్టీ నాయకులకు పంపిస్తే ఆ జాబితాలో అధికార పార్టీ నాయకులు ఎవరు పేర్లను, అయితే సిఫార్సు చేస్తారో వారి పేర్లు మాత్రమే మెప్మా అధికారులు పైవారికి పంపిస్తున్నారని,అంతలా మాత్రాన దరఖాస్తులు ఇంటర్వ్యూలు ఎందుకని,వారు మనుషులకు వారే పేర్లు ఇచ్చి వారే దరఖాస్తు చేసి వారికే మంజూరు చెయ్యొచ్చు కదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,నారా లోకేష్ మాత్రం వారి కూటమి ప్రభుత్వంలో బలహీనవర్గాల, సామాన్య ప్రజలందరికీ కార్పొరేషన్ రుణాలు అంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మీడియా ముందు చెబుతుంటే,మదనపల్లిలో మాత్రం అందుకు భిన్నంగా వారి నాయకులు చేస్తున్నా రని, సామాన్య ప్రజలు,బలహీనవర్గాల వారికి ఇక్కడ జరుగుతున్న గోల్మాల్ తెలియక ఎంతో ఆశతో రుణాలు మంజూరు అవుతాయని,ఐదారు రోజులు పాటు పనులు మానుకొని, రుణాలు దరఖాస్తు కోసం కావలసిన సర్టిఫికెట్లకు డాక్యుమెంట్లకు వేలకు వేల రూపాయలు ఖర్చు పెట్టుకుని నష్టపోతున్నారని,నిజమైన అర్హులకు అన్యాయం జరిగిన నష్టపోతున్నారని,వారికి నష్టం జరగ కుండా సాధారణ ప్రక్రియ ద్వారా నిజమైన అర్హుల ఓ న్యాయం జరిగేలాగా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఇప్పుడు సిఫార్సు చేసిన వారిని ఎలాంటి ఎలిజిబిలిటీ క్రైటీరియాతో సెలెక్ట్ చేశారో చెప్పాలని,నిజమైన అర్హులకు అన్యాయం జరిగితే లోకాయుక్త, అవసరమైతే కోర్టును ఆశ్రయిస్తామని పునీత్ తెలిపారు.ఈకార్యక్రమంలోబివైఎస్‌నాయకులు హరికృష్ణ, జిలాని బాషా, పూర్ణ చంద్ర, వినయ్,శశి కుమార్, నిజాం, బాలకృష్ణ,రమేష్,సాయికిరణ్, అఖిల్,ద్వారక పాల్గొన్నారు.

# హైకోర్ట్ ఉత్తర్వులు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- ఆదినారాయణ రెడ్డి, సృజనలపై కేసు నమోదు చేయాలి
- దౌర్జన్యంగా మాపై దాడికి ప్రయత్నించారు
- అర్బన్ సిఐకి ఫిర్యాదు చేసిన దశరధరామిరెడ్డి

**రాయచోటి ప్రతినిది, మేజర్ న్యూస్:** హై కోర్ట్ ఉత్తర్వులు అతిక్రమించిన ఆదినారాయణ రెడ్డి, అతని భార్య సృజనలపై చర్యలు తీసుకోవాలని రాయచోటి పట్టణానికి చెందిన దశరధరామిరెడ్డి శనివారం సాయంత్రం అర్బన్ సిఐ చలపతికి ఫిర్యాదు చేసినట్లు మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002 సంవత్సరంలో సర్వే నెం. 553లో రెండు సెంట్ల భూమిని ఆది రెడ్డి, ముబారక్ కు అమ్ముటకు ధర నిర్ణయించుకుని దస్తావేజు వ్రాసి ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం ఆది రెడ్డి, ముబారక్ లు విక్రయ సమయంలో కేవలం 1.50 సెంట్లు భూమికి మాత్రం డబ్బు చెల్లించడంతో వారికి ఉత్తరం వైపున గల 1.50 సెంట్లు భూమి స్వాధీనం చేయడం జరిగిందన్నారు. దక్షిణం వైపున 0.50 సెంట్లు నా స్వాదీనంలోనే ఉందన్నారు. నా దగ్గర దస్తావేజు పొందిన ఆదిరెడ్డి, ముబారక్ లు ఆదినారాయణ రెడ్డికు 0.50 సేంట్లకు ఒక నామకార్ధపు దస్తావేజు వ్రాసి ఇవ్వడం జరిగిందన్నారు. ఆదినారాయణ రెడ్డి నా భూమిలో ఏనాడు స్వాధీనంలో లేడన్నారు. ఆదినారాయణ రెడ్డి నామకార్ధపు దస్తావేజు సహాయంతో 2021లో రాయచోటి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో వాజ్యం దాఖలు చేయడం జరిగిందన్నారు. పై వాజ్యం పెండింగ్లో ఉండగానే రాయచోటి తహసీల్దార్ మరియు అప్పటి పోలీస్ లను ఆశ్రయించి భూమిని కొలిచేందుకు నాకు నోటీసులు ఇవ్వడం జరిగింద న్నారు. అప్పుడు నేను 2022లో ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్‌లో అప్పటి అధికారులు, మండెం ఆదినారాయణ రెడ్డిలపై రిట్ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. హైకోర్ట్ రాయచోటి తహసీల్దార్, సబ్ ఇన్స్పెక్టర్, ఆదినారాయణ రెడ్డిలకు వ్యతిరేకంగా సర్వే నెంబర్ 553 లో గల 0.50 సెంట్లు భూమిపై నా అనుభవం అంతరాయం కలిగించ రాదని ఆదేశాలు జారీ చేశారన్నారు. ఆదినారాయణ రెడ్డి దౌర్జన్యంగా మనుషులను తీసుకొచ్చి నా స్థలంలోకి ప్రవేశించి నా భార్య పై చేయి చేసుకునే ప్రయత్నం చేయగా అక్కడున్న కొంతమంది అడ్డు పడి విడిపించారన్నారు. ఇప్పటికైనా రాయచోటి పోలీసు అధికారులు హైకోర్ట్ ఉత్తర్వులు అతిక్రమించిన మండెం ఆదినారాయణ రెడ్డి అతని భార్య సృజన మరియు అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రోగులకు అన్ని వేళలా వైద్య సేవలు

డి.సి హెచ్.ఎస్ ఆంజనేయులు



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** మారుమూల ప్రాంతాల్లోని నిరుపేద రోగులకు అంకితభావంతో వైద్యం అందించాలని డిసిహెచ్ఎస్ ఆంజనేయులు సూచించారు. శనివారం ఆయన తంబళ్లపల్లె సిహెచ్సి ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. హాస్పిటల్లో రికార్డులు, క్యాజువాలిటీ, ఎక్స్రే యూనిట్, ఆపరేషన్ థియేటర్ పరిశీలించారు. రోగులకు వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆసుపత్రిలో ఓ.పి ఎక్కువగా ఉండడం, ఎమర్జెన్సీ, డెలివరీ కేసులు ఉన్నందున ఇద్దరు డిప్యుటేషన్‌లో ఉన్న డాక్టర్లను ఏర్పాటు చేయాలని మెడికల్ ఆఫీసర్ తేజస్వి కోరారు. అదేవిధంగా నూతన భవన సముదాయం ప్రారంభంతో పాటు సౌకర్యాలు కల్పనకు సహకరించాలన్నారు. తంబళ్లపల్లి సిహెచ్సి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని వైద్యులతో పాటు సిబ్బంది సకాలంలో హాజరై వైద్య సేవలు అందించడంలో చొరవ చూపాలని డిసిహెచ్ఎస్ సూచించారు. ఆయన వెంట మెడికల్ ఆఫీసర్ తేజస్వి, సర్జన్ డాక్టర్ రెడ్డి మహేశ్వర రాజు, డాక్టర్ విక్రాంత్, హెడ్ నర్స్ గ్లోరీ, ఐసిటిసి కౌన్సిలర్ చంద్రమోహన్, ఎల్ టి బాలాజీ, గోవర్ధన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# భార్య,పిల్లలు అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మండలంలోని,బిసి కాలనీలో నివాసముండే బత్తుల హనుమంతు కుమారుడు బత్తుల వాసు అనే వ్యక్తి 14 సంవత్సరాల క్రితం సునీలని వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు సందీప్ మరియు ఒక కుమార్తె కీర్తిక సంతానము ఉన్నారు. ఈ నెల 27వ తేదీ అనగా శుక్రవారం ఉదయం వాసు సొంత పనుల నిమిత్తం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాత్రి 7.30 గంటలకు ఇంటికి వచ్చి చూడగా తన భార్య మరియు పిల్లలు కనిపించలేదు. ఈ విషయం తెలుసుకుని వాసు మరియు ఇతని అన్న ఆంజనేయులు ఇద్దరూ కలిసి బి.కొత్తకోట చుట్టుపక్కల మరియు బంధువుల ఇళ్ల వద్ద వెతకగా వారి ఆచూకీ కనపడలేదు. దీంతో శనివారం బి.కొత్తకోట పోలీస్ స్టేషనులో ఫిర్యాదు ఇవ్వగా పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంటి వద్దకే రేషన్



వృద్ధులు, దివ్యాంగుల హర్షం

**సుండుపల్లి మేజర్ న్యూస్ :** రేషన్ షాపుల్లో అక్రమాలను అరికట్టేందుకు కార్డుదారులకు అవసరమైన సమయంలో సరుకులు తీసుకునేందుకు వీలుగా కూటమి ప్రభుత్వం పలు మార్పులు చేపట్టింది. 65 ఏళ్లు దాటిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందజేసేలా ఏర్పాటు చేశారు. చాలా చోట్ల డీలర్లు సరిగా అందించలేదని అధికారులు గుర్తించారు. ఆ క్రమంలో గత నెలలో కొందరు తీసుకోలేక పోయారు దీన్ని గుర్తించిన ప్రభుత్వం తాజాగా ఐదు రోజుల ముందే సరుకులు ఇవ్వాలని ఆదేశించారు. సచివాలయ పరిధిలో విఆర్వోలు పర్యవేక్షిస్తున్నారు. డీలర్లు ప్రతి నెల ఒకటి నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి 8 గంటల వరకు సరుకులు అందజే యాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. దీంతో సుండుపల్లి తహసిల్దార్ మహబూబ్ చంద్ ఈ నెల ముందుగానే వృద్ధులు, దివ్యాంగుల ఇంటి వద్దకు వెళ్లి సరుకులు అందిస్తున్నారు. 100 శాతం సరుకులు పంపిణీ చేయాలని లక్ష్యంతో పర్యవేక్షిస్తున్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఎదురు చూపులు

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజక వర్గ పరిధిలోని సిఎంఆర్ఎఫ్ నిధుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఎదురుచూపులు తప్పడంలేదు దీపంలా మారనున్నట్లు తెలుస్తోంది. శాసన సభ ఎన్నికలలో రాజంపేట నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన సుగవాసి బాల సుబ్రమణ్యం ద్వార ముఖ్య మంత్రి సహాయ నిది కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు మండలానికి చెందిన సుండుపల్లె,రాయవరం కు చెందిన కొందరు తెలిపారు. సుగవాసి బాల సుబ్రమణ్యం ఇటీవల తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్లడంతో వివిధ రకాల వ్యాధుల నివారణలో భాగంగా కార్పొరేట్ ఆసుపత్రులలో తమ ఆరోగ్యాలను బాగు చేయించుకున్న వారు ముఖ్య మంత్రి సహాయనిది తమనుఅదుకుంటుందన్న ఆశతో దరఖాస్తులు చేసుకున్నామనిఅప్పులుచేసుకునివైద్యంచేయించుకుని తెచ్చిన బిల్లుల తో దరఖాస్తు చేసుకున్నామని ప్రస్తుతం నిధులు విడుదల అవుతాయో లేదో నని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తులు చేసుకున్నామని సుబ్రమణ్యం తెలుగుదేశం పార్టీ నుంచి వెళ్లిపోవడంతోతమదరఖాస్తులుఏమవుతయోనని దరఖాస్తుదారుల లో కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్టేట్ లెవెల్ కన్సిల్టేటివ్ కమిటీమెంబర్‌గా గడ్డం చెంగల్ రాజు




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్టేట్ లెవెల్ కన్సిల్టేటివ్ కమిటీ మెంబర్ మెంబర్) గా నియమింపబడిన రైల్వే కోడూరు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గడ్డం చెంగల్ రాజు కిహృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన రైల్వేకోడూరు ఐదు మండలాల నియోజకవర్గ అధ్యక్షులు మరియు నియోజకవర్గ నాయకులు మండలంలోని కార్యకర్తలు అభిమానులు బంధువులు శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా సర్పంచుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**కలికిరి మేజర్ న్యూస్:** మహిళా సర్పంచుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఎంపీడీవోభానుమూర్తిరావు తెలిపారు. సోమవారం నుండి కలికిరి సిఎల్ ఆర్సి భవనంలోనియోజకవర్గంలోనిమహిళా సర్పంచులకు గ్రామ పంచాయతీల అభివృద్ధి పై రిసోర్స్‌పర్సన్‌లచేశిక్షణకార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లుఆయనతెలిపారు. ఈ కార్యక్రమానికినియోజకవర్గంలోనికలికిరి,కలకడ, వాల్మీకిపురం,గుర్రంకొండ, కె.వి. పల్లి, పీలేరు మండలాల్లో ఎన్నికైన మహిళా సర్పంచులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# సిద్ధవటం వీఆర్వోకు అదనపు బాధ్యతలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సిద్ధవటం వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న కేశవులు పెద్దపల్లి వీఆర్వో ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా వీఆర్వో కేశవులు భాకరాపేట గ్రామ సచివాలయంలో శనివారం ఆ మాట్లాడుతూ పెద్దపల్లి గ్రామ సచివాలయ విఆర్ఓ గా విధులు నిర్వహిస్తున్న శివ శంకర్ అనారోగ్యాల కారణం వల్ల సెలవు పెట్టడం తోమాపై అధికారులు ఆదేశాలతో పెద్దపల్లి రెవిన్యూ వీఆర్వోగా అదనపు బాధ్యతలు చేపట్టా అని,విద్యార్థుల సర్టిఫికెట్లు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల సమస్యలపై నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు

## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి

నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664